

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....


# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 256 ఎడిటర్: కె.యువరాజ్ శుక్రవారం 26-6-2026 పేజీలు: 4 వెల: రూ.3/-


వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు

## ప్రభుత్వ ఉద్యోగులకు
# 'ప్రజా ప్రభుత్వం' బంపర్ ఆఫర్

- ఒక్క రూపాయి భారం లేకుండా రూ కోటి 25 లక్షల ఉచిత ప్రమాద బీమా - విమాన ప్రమాదమైతే రూ. 2 కోట్ల నుంచి రూ. 3 కోట్ల వరకు రక్షణ - కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బందికీ వర్తింపు - దేశ చరిత్రలోనే తొలిసారి - ఒకటో తేదీనే జీతాలు.. - త్వరలోనే 'క్యాష్‌లెస్' హెల్త్ కార్డ్స్ - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, జూన్ 25 (వన్‌నేషన్):** తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాల్లో భద్రత, భరోసా కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని క్యాబినెట్ ఉద్యోగుల సంక్షేమం కోసం దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా సరికొత్త ఉచిత బీమా పథకాన్ని ఆమోదించిందని ఆయన వెల్లడించారు. ఈ పథకం ద్వారా అటు ప్రభుత్వంపై కానీ, ఇటు ఉద్యోగులపై కానీ ఒక్క రూపాయి కూడా అదనపు భారం పడకుండా, బ్యాంకులతో మాట్లాడి ఈ భారీ బీమా రక్షణను కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ అద్భుతమైన బీమా పథకం ద్వారా సాధారణ ప్రమాదాల్లో మరణిస్తే రూ. కోటి 25 లక్షలు, అదే విమాన ప్రమాదం జరిగితే రూ. 2 కోట్ల నుంచి రూ. 3 కోట్ల వరకు బీమా పరిహారం అందుతుందని భట్టి విక్రమార్క వివరించారు. 18 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల ఉద్యోగులకు రూ. 10 లక్షల జీవిత బీమా రక్షణ ఉంటుందన్నారు. ప్రమాదవ శాత్తూ శాశ్వత సంపూర్ణ వైకల్యం 2లో

# దక్షిణాది రాష్ట్రాల సరికొత్త ఐక్యత.!!

- హోసపేటలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్ల ప్రారంభోత్సవం - హాజరైన ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి,కర్ణాటక సీఎం డీకే శివకుమార్ - 2024 వరదల్లో దెబ్బతిన్న గేట్ల స్థానంలో రూ.51 కోట్లతో నూతన నిర్మాణం - ప్రారంభోత్సవానికి ముందు మర్యాదపూర్వకంగా సమావేశమైన నేతలు..




**కర్నూలు, జూన్ 25 డి కాసిం (వన్ నేషన్ ప్రతినిధి):** దక్షిణ భారతదేశానికి అన్నపూర్ణగా,మూడు రాష్ట్రాల లక్షలాది ఎకరాల ఆయకట్టుకు జీవనాడిగా నిలిచిన ప్రఖ్యాత తుంగభద్ర డ్యామ్ 73 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో ఒక అత్యంత అరుదైన,సువర్ణ ఘట్టం ఆవిష్కృతమైంది. కర్ణాటకలోని విజయనగర జిల్లా హోసపేట వేదికగా తుంగభద్ర ప్రాజెక్టుకు రూ.51 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా పునర్నిర్మించిన 33 కొత్త స్పిల్ వే గేట్లను (క్రస్ట్ గేట్లు) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి,కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్,కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఉమ్మడిగా ప్రారంభించారు.ఏపీ తరఫున మంత్రులు నిమ్మల రామానాయుడు,పయ్యావుల కేశవ్ కూడా ఈ చారిత్రాత్మక వేడుకలో పాల్గొన్నారు.గేట్ల ప్రారంభోత్సవం అనంతరం నేతలంతా హోసపేటలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు తరలివచ్చారు.

**నాడు విపత్తు.. నేడు పునరుజ్జీవం**

బహిరంగ సభలో 3లో

# గిరిజనుల సంక్షేమానికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలి: నరసింహ నాయక్...



**హైదరాబాద్ / జూన్ 25 / వన్ నేషన్ :** గిరిజనుల సంక్షేమం, రిజర్వేష న్ల అమలు మరియు అభివృ ద్ధి అంశాలపై ప్రభుత్వం మరిం త దృష్టి సారించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నరసింహ నాయక్ కోరారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడు తూ, గిరిజనుల సమస్యలు, రిజర్వేషన్ల అమలు, సంక్షేమ పథకాలపై విస్తృత చర్చ అవసరమని అన్నారు. ఈ సందర్భంగా ఉదయం తన నివాసం వద్ద పోలీసులు తనను బయటకు వెళ్లకుండా నిరోధించారని పేర్కొన్నారు. రిజర్వేషన్ల అంశంలో అన్ని వర్గాల ప్రయోజనాలను దృష్టి లో ఉంచుకుని ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. అలాగే గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ప్రజా ప్రతినిధులు చేపట్టిన అభివృ ద్ధి కార్యక్రమాలపై సమగ్ర సమాచారం ప్రజలకు అందు బాటులో ఉంచాలని కోరారు. లంబాడీ సమాజానికి రాజకీ యంగా, సామాజికంగా మరిం త ప్రాధాన్యత కల్పించాలని, వారికి మంత్రి పదవి ఇవ్వడం తో పాటు సేవాలాల్ కార్పొరేష న్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గిరిజనుల సమస్యల పరిష్కా రానికి ఎస్టీ కమిషన్‌ను ఏర్పా టు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా గిరిజ నుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం తగిన చర్య లు చేపట్టాలని నరసింహ నాయక్ విజ్ఞప్తి చేశారు.

## క్యూర్ పరిధిలో 10 అంతస్తుల్లో
# ఇందిరమ్మ ఇళ్లు

- ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు: మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, జూన్ 25 (వన్‌నేషన్):** కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లను అంతస్తుల వారీగా నిర్మిస్తామని, ఒక్కొక్కటి 10 అంతస్తులతో ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివ్షసరెడ్డి తెలిపారు. గురువారం సచివాలయంలో క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పాటు ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల శాశ్వత భవనాల నిర్మాణం, భద్రాచలం దేవస్థానం అభివృద్ధి అంశాలపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్యూర్ పరిధిలో ఈ ఏడాది లక్ష ఇళ్ల నిర్మాణాలను లక్ష్యంగా పెట్టుకున్నామని, తొలి విడతలో ప్రతి నియోజకవర్గానికి 500 ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. క్యూర్ పరిధిలో 26 నియోజకవర్గాల్లో 20 చోట్ల స్థలాలు గుర్తించామని, ఈనెల 28 వరకు మిగిలిన ప్రాంతాల్లోనూ స్థలాలను ఖరారు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రతి స్థలానికి సంబంధించిన డిజైన్లు, నిర్మాణ నమూనాలను కూడా సిద్ధం చేయాలన్నారు. ఇళ్లకు సంబంధించి విధివిధానాలు, అర్హతలు, దరఖాస్తు ప్రక్రియ వివరాలతో కూడిన బ్రోచర్‌ను జూలై మొదటి వారంలో విడుదల చేస్తామని వెల్లడించారు. ఇక రాష్ట్రంలో ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలను నిర్మిస్తున్నామని, వాటిని హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఒకే మోడల్‌లో నిర్మించనున్నట్టు తెలిపారు. కలెక్టర్లతో సమన్వయం చేసుకుని పనులు ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయ భవనాల మరమ్మతులకు సంబంధించి హౌసింగ్ ఏఈలు ప్రతిపాదనలు పంపాలని సూచించారు.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా?

బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?

అయితే రండి...





తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# బీసీల సమస్యలకు పరిష్కారం చూపాలి: బేరి రామచందర్ యాదవ్

**-బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావుకి వినతి పత్రం అందించిన బీసీ కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్**



**హైదరాబాద్, జూన్ 25 (వన్‌నేషన్):** తెలంగాణలోని బీసీ కులాల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ కోరారు. బీసీల డిమాండ్ల కోసం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకి శేరిలింగంపల్లి నియోజక వర్గ కంటెస్టింగ్ అభ్యర్థి మారబోయిన రవి కుమార్ యాదవ్ కి ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ సమక్షంలో ఓబీసీ సమస్యల గురించి వినతి పత్రం సమర్పించారు.

బీసీ కుల సంఘాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, బీసీ నాయకులు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రగుండ్ల ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మియాపూర్ ఓబీసీ మోర్చా సమావేశం మదినగూడ భూమి బ్యాంకెట్ హాల్లో నిర్వహించారు. ముఖ్యంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నందున 54 శాతం ఉన్న బీసీలకు న్యాయం చేయాలని పేద వర్గాలైన 132 బీసీ కులాలకు అన్ని విధాల సహాయ పడాలని విన్నవిస్తూ మెమొరాండం అందజేశారు.

బీసీ కులాల్లో ఎక్కువగా పేదలు ఉన్నందున విద్యా, వైద్యంలాంటి అధిక ఖర్చులు భరించలేని పక్షంలో ఉన్న పేదలకు కేంద్ర ప్రభుత్వం కూడా బాధ్యత తీసుకొని విద్య కోసం ఎక్కువ బడ్జెట్ కేటాయించాలని కోరారు. పేదల కోసం ముద్ర లోన్లు, సబ్సిడీ లోన్స్ మిగతా అన్ని సంక్షేమ పథకాలను తూచా తప్పకుండా అన్ని బీసీ కుల సంఘాలకు వర్తించే విధంగా వృత్తి ధర్మంగా 132 కులాలకు సహాయం చేయాలని కోరారు

రైతుల్లో 50 శాతం కంటే ఎక్కువ ఉన్న బీసీలు చాలామంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. బ్యాంకు లోన్ ఇవ్వనందున ఎంతో మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులకు సబ్సిడీ ఎరువులు సబ్సిడీ విత్తనాలు అవన్నీ కూడా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రైతులకు సహాయపడాలని విన్నవించారు. ప్రజాస్వామ్యంలో చేతినిండా పని, కడుపునిండా అన్నం ఉండాల్సిందే. గ్రామీణ ప్రాంతాల్లో రోజుగార్ యోజన గ్రామీణ సడక్ యోజన ఎన్ని యోజనాలు ఉన్నా కూడా పేదరికానికి తొలగించే విధంగా ప్రభుత్వాలు ఇంతవరకు ప్రయత్నం చేయలేదన్నారు. బీసీ కులాల బిసి సంఘాల ప్రధాన కార్యదర్శులు అధ్యక్షులు, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ విజ్ఞప్తితో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు ఆర్కే సాయన్న ముదిరాజ్ మేదరి సంఘం అధ్యక్షులు కొంటు ముకుందం బట్రాజు సంఘం అధ్యక్షులు రాజు విశ్వబ్రాహ్మణ సంఘం శేరిలింగంపల్లి శ్రీశైలం కురుమ, సాయిలు విశ్వకర్మ సంఘం హరికృష్ణ చారి ఐక్యవేదిక ఆర్గనైజింగ్ కార్యదర్శి కోటగిరి మారుతి అధ్యక్షులు కృష్ణమోహన్ యువత అధ్యక్షులు కొంటూ సుమన్ ఆంజనేయులు గౌడ సంఘం రామకృష్ణ గౌడ్ మున్నూరు కాపు సంఘం బి కృష్ణ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయిలు, ముత్యం ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు 'ప్రజా ప్రభుత్వం' బంపర్ ఆఫర్

**(1వ పేజీ తరువాయి)**




లేదా పాక్షిక వైకల్యం సంభవించినా ఈ పథకం ద్వారా ఉద్యోగులకు ఆర్థిక అండ లభిస్తుందన్నారు. కేవలం రెగ్యులర్ ఉద్యోగులకే కాకుండా.. నెలనెలా ప్రభుత్వ రికార్డుల ద్వారా జీతం పొందే కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, ఇతర తాత్కాలిక ఉద్యోగులందరికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు.

తమ కుటుంబంలో సంపాదించే వ్యక్తికి ఏదైనా ఆపద వస్తే ఆ కుటుంబం రాత్రికి రాత్రే రోడ్డున పడే పరిస్థితి ఉండకూడదు. ఉద్యోగులు కేవలం జీతగాళ్లు కాదు, వారి కుటుంబాలకు ఈ ప్రభుత్వం ఒక పెద్ద దిక్కుగా ఉంటుందని నమ్మకం కలిగించడమే మా లక్ష్యమని భట్టి విక్రమార్క చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు 15 లేదా 20వ తేదీ వరకు రాకపోవడం వల్ల ఉద్యోగులు పడిన ఇబ్బందులను భట్టి విక్రమార్క గుర్తుచేశారు. ప్రస్తుత కాలంలో ఇళ్లు, వాహనాలు, పిల్లల చదువుల కోసం ప్రతి ఒక్కరూ బ్యాంక్ ఇన్‌స్టాల్మెంట్స్ (ఈఎంఐలు) కడుతున్నారు. సకాలంలో జీతాలు రాకపోతే వారి అకౌంట్లు బ్యాడ్ అకౌంట్స్‌గా మారి సిబిల్ స్కోర్ దెబ్బతినేది. మా ప్రభుత్వం రాగానే ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉన్నప్పటికీ, సీఎం రేవంత్ రెడ్డి గారు 'ఉద్యోగుల హక్కులను కాపాడాలి' అని గట్టిగా నిర్ణయించుకుని, ఒకటో తేదీ నాడే జీతాలు ఇచ్చేలా కఠినమైన ప్రణాళికను అమలు చేశారని అన్నారు. ఉద్యోగ సంఘాలు ఎప్పటి నుంచో కోరుతున్న హెల్త్ కార్డ్ల సమస్యకు ప్రజా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఒక ప్రత్యేక 'ట్రస్ట్' ద్వారా ఉద్యోగులందరికీ పూర్తి స్థాయిలో 'క్యాష్‌లెస్' (నగదు రహిత) వైద్య సేవలు అందించేలా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, దీనివల్ల ఆరోగ్య భద్రత మరింత మెరుగవుతుందని భరోసా ఇచ్చారు.

### లబ్ధిదారులకు చేరవేసే వారధులు ఉద్యోగులే..

రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాల సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తోందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10 లక్షల ఉచిత వైద్యం, ఫీజు రీయింబర్స్‌మెంట్, రేషన్ కార్డులపై సన్నబియ్యం, కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ ద్వారా రూ. 1,11,116 ఆర్థిక సాయం వంటి ఎన్నో పథకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ సంక్షేమ ఫలాలను చిట్టచివరి లబ్ధిదారునికి చేర్చడంలో డెలివరీ మెకానిజంగా ఉద్యోగులే కీలక పాత్ర పోషిస్తున్నారని, అందుకే వారి కుటుంబ సంక్షేమాన్ని కూడా ప్రభుత్వం తన బాధ్యతగా తీసుకుందని కొనియాడారు.

ఈ బీమా పథకం నమోదుకు ముందుకు వచ్చిన బ్యాంకర్లకు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సుదూర విజన్‌కు అనుగుణంగా, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు ఉద్యోగులు, బ్యాంకర్లు, ప్రభుత్వం సమష్టిగా, చేయి చేయి కలిపి ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఘనంగా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు

# శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి జన్మదిన వేడుకలు




**కూకట్‌పల్లి ప్రతినిధి, జూన్ 25 (వన్‌నేషన్):** బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి తన కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నాడు... ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్మికులు, అలాగే ఆటో కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, నియోజకవర్గ నాయకులు, మీడియా మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి కార్మికలు, మీడియా మిత్రులు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు... స్థానిక కార్మికులు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండే కార్మిక నాయకుడు రవి ఎలప్పుడు కార్మికులకు కష్టమొచ్చిన నేనున్నా అంటూ ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేదాకా వురుకునే ప్రసక్తే లేదని ముందుండి మా కార్మికుల కుటుంబాలకు అండగా నిలుస్తున్న రవి కి మరొకసారి పుట్టినరోజు శుభాకాంక్షలు అని తెలిపారు.. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కుటుంబ సభ్యులతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సర్ లో తప్పక పాల్గొనండి

**-టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పిలుపు - కంది మండలం ఏద్దుమైలారం లో సర్ ప్రక్రియ ను పరిశీలించిన నిర్మలా జగ్గారెడ్డి**



**ఏద్దుమైలారం, జూన్ 25 (వన్‌నేషన్):** ప్రజలందరూ సర్ ప్రక్రియ లో తప్పనిసరిగా పాల్గొనాలని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కంది మండలం ఏద్దుమైలారం గ్రామం లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు అత్యంత విలువైనదని, తమ ఓటును కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ సర్ ప్రకియ లో పాల్గొనాలని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ అనేది ఇదే తొలిసారి కాదని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది ఎనిమిదోసారి జరుగుతున్న సవరణ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్ , కంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోగులయ్య, ఏద్దు మైలారం సర్పంచ్ చంద్రయ్య, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి , నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తుంగభద్ర నూతన గేట్ల ప్రారంభం రాయలసీమ రైతాంగ పాలిట మైలురాయి..

**- ఎమ్మెల్యే డాక్టర్ బివి.జయనాగేశ్వర రెడ్డి**



**ఎమ్మిగనూరు: జూన్ 25 కే యం డి యూసుఫ్ (వన్ నేషన్) :** తుంగభద్ర జలాశయంలో నూతన స్పిల్‌వే (క్రస్ట్) గేట్ల ప్రారంభోత్సవం రాయలసీమ రైతాంగ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యనేతల సమక్షంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు తుంగభద్ర నూతన గేట్లను ప్రారంభించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.గత ఏడాది ఆగస్టులో తుంగభద్ర జలాశయం 19వ గేటు కొట్టుకుపోవడంతో రాయలసీమ రైతాంగం తీవ్ర ఆందోళనకు గురైందని,అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి కేవలం ఆరు నెలల రికార్డు సమయంలోనే సుమారు రూ.51 కోట్ల వ్యయంతో మొత్తం 33 గేట్లను పూర్తిగా మార్చి జలాశయ భద్రతను పటిష్టం చేసిందని ఎమ్మెల్యే కొనియాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,1953లో నిర్మితమైన తుంగభద్ర ప్రాజెక్టు కర్నూలు,అనంతపురం,కడప జిల్లాల రైతాంగానికి జీవనాధారమని,దాదాపు 1.46 లక్షల హెక్టార్ల ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్న ఈ ప్రాజెక్టు భద్రత ఇప్పుడు మరింత బలోపేతమైందన్నారు.నూతన గేట్ల ఏర్పాటు వల్ల సాగునీరు,తాగునీటి అవసరాలకు దీర్ఘకాలిక భరోసా లభించిందని తెలిపారు.గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదంలో పడిన తుంగభద్ర జలాశయానికి నేడు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ సమర్థవంతమైన నాయకత్వం,అంతర్రాష్ట్ర సమన్వయం వల్లే కొత్త జీవం లభించిందన్నారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా జలాశయంలో పూడికతీత,నీటి నిల్వ సామర్థ్యం పెంపు వంటి భవిష్యత్ ప్రణాళికలపై ప్రభుత్వం దృష్టి సారించడం అభినందనీయమని పేర్కొన్నారు.రాయలసీమ రైతాంగ భవిష్యత్తుకు భరోసా కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,కూటమి ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే డాక్టర్ బివి.జయనాగేశ్వర రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రం లో దళితుల మీద జరిగిన దాడులపై ఉక్కుపాదం మోపుతున్న కూటమి ప్రభుత్వం..

## - కూటమి యస్సి చట్టాలు కఠినంగా అమలు చేయడం హర్షించదగ్గ విషయం..




**నందవరం జూన్ 26 బాలాజీ (వన్ నేషన్) :** రాష్ట్ర ప్రభుత్వం దళితుల మీద దాడులుపై అధికారులు ఎప్పటికి అప్పుడు సమీక్షలు సర్వేలు చేపడుతూ చట్టాలను కఠినంగా అమలు చేయడంలో కూటమి విజయవంతం అయిందని విజయలక్ష్మి పత్రికా ముఖంగా తెలిపారు.తప్పు చేసిన అధికారులను సైతం జైళ్లకు పంపుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అట్రాసిటీ కేసుల విచారణలో ఎలాంటి రాజకీయ ప్రలోబలు లేకుండా నిష్పక్షపాతంగా చేసి బాధితులకు అండగా ఉండటం చంద్రబాబు పాలనకే సాధ్యం అని ఆమె తెలిపారు.రాష్ట్రంలో మాదిగలపై దాడులు జరిగిన ప్రతి ఘటనపై కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించిందని నిందితులపై కేసులు నమోదు చేసి,అరెస్టులు చేసి,బాధిత కుటుంబాలకు న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటోందని ఆమె తెలిపారు.గత ఐదేళ్లలో దళితులు,బీసీలు,మైనార్టీలపై జరిగిన దాడుల సమయంలో వైసీపీ ప్రభుత్వం ఎందుకు మౌనం వహించిందని విజయలక్ష్మి ప్రశ్నించారు.దళిత యువకుడు డాక్టర్ సుధాకర్,డ్రైవర్ సుబ్రహ్మణ్యం,వరప్రసాద్,కిరణ్ వంటి ఘటనల్లో ఎందుకు న్యాయం జరగలేదు ఈరోజు మా పాలపై మా నాయకులపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని ఆమె ఏద్దేవా చేశారు.దళితుల హత్యలు చేసిన నాయకులను ఎందుకు వైసీపీ పార్టీ సస్పెండ్ చేయలేదు అని ఆమె విమర్శించారు.ఇదే దళితులపై వైసీపీ కి ఉండే చిత్తశుద్ధి అని ఆమె తీవ్రంగా మండిపడ్డారు.గత వైసీపీ పాలన లో దళితుల పై జరిగిన దాడులతో పోలిస్తే ఈ రెండేళ్లు కూటమి పాలన లో 25% క్రైం రేట్ తగ్గింది అని సాక్షత్తు కేంద్రం విడుదల చేసిన రిపోర్ట్స్ చెప్తున్నాయ్ అని విమర్శలు మాని నిజాలు తెలుసుకోవాలని ఆమె తెలిపారు.

# హైదరాబాద్‌లో ఐదు ప్రత్యేక రిటైల్ దుకాణాలను ప్రారంభించిన యూరోగ్రిప్



**హైదరాబాద్, జూన్ 25 (వన్‌నేషన్):** యూరోగ్రిప్ టైర్స్, టీవీఎస్ శ్రీచక్ర లిమిటెడ్‌కు చెందిన భారతదేశ ప్రముఖ ద్విచక్ర మరియు త్రిచక్ర వాహన టైర్ బ్రాండ్, తెలంగాణలోని హైదరాబాద్‌లో ఐదు కొత్త ప్రత్యేక రిటైల్ దుకాణాలను ప్రారంభించినట్లు ఈరోజు ప్రకటించింది . వీటిలో మూడు స్టోర్లను హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (HPCL) సహకారంతో వారి వ్యాపార భాగస్వామి ద్వారా ఫ్రాంచైజీ




చేయబడ్డాయి. ఈ నూతన స్టోర్ల ప్రారంభం, భారతదేశవ్యాప్తంగా యూరోగ్రిప్ టైర్స్ తన రిటైల్ విస్తరణ వ్యూహాన్ని కొనసాగిస్తున్నట్లు సూచిస్తోంది. వీటి ద్వారా సంస్థ తన మార్కెట్ ఉనికిని మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు, కస్టమర్లకు సమగ్ర టైర్ మరియు ద్విచక్ర వాహన సంరక్షణ సేవలను ఒకే చోట అందించాలనే తన నిబద్ధతను మరోసారి చాటుతోంది. ఈ మిలాన్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మిస్టర్ టి.కె.రవి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, టీవీఎస్ శ్రీచక్ర లిమిటెడ్ లు పాల్గొన్నారు.

# ఆర్ యు బి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

## మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్



**మల్కాజిగిరి, జూన్ 25 (వన్‌నేషన్):** వినాయక్ నగర్ డివిజన్ పరిధిలో ప్రతిపాదించిన ఆర్‌యూబీ (రైల్వే అండర్ బ్రిడ్జి) నిర్మాణంపై స్థానిక కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌యూబీ నిర్మాణం కోసం అధికారులు మార్కింగ్ చేయడంతో పలు ఇళ్లు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌యూబీ నిర్మాణం జరిగితే ఇప్పటికే ఇరుకుగా ఉన్న కాలనీ రోడ్లు మరింత ఇరుకుగా మారి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని స్థానికులు తెలిపారు. గోడలు నిర్మిస్తే అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమస్యను కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి దృష్టికి తీసుకెళ్లగా ఆమె వెంటనే స్పందించి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అపాయింట్‌మెంట్ తీసుకుని బాధితులను ఆయన వద్దకు తీసుకెళ్లారు. కాలనీవాసుల సమస్యలను విన్న ఎంపీ ఈటల రాజేందర్ వెంటనే స్పందించారు. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, సంబంధిత డీజీఎం అధికారులతో మాట్లాడి ప్రజలకు ఇబ్బంది లేకుండా పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహేశ్వరి, వీరేశం, సుధాకర్, శ్రీనివాస గుప్తా, శ్రీధర్ బాబు, రాణి తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాది రాష్ట్రాల సరికొత్త ఐక్యత.!!

(1వ పేజీ తరువాయి)



ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తన మార్క్ ప్రసంగంతో అందరినీ ఆకట్టుకున్నారు.తుంగా పాణం.. గంగా స్నానం” అనే సామెతను గుర్తు చేస్తూ తుంగభద్ర నది పవిత్రతను కొనియాడారు.2024 ఆగస్టులో వచ్చిన భారీ వరదలకు 19వ నంబర్ గేటు కొట్టుకుపోయినప్పుడు నిపుణుడు కన్నయ్య నాయుడు నేతృత్వంలో రికార్డు సమయంలో తాత్కాలిక ‘స్టాప్‌లాక్’ గేటును అమర్చి అపారమైన జల వృధాను అడ్డుకున్నామని గుర్తుచేశారు.ఆ తర్వాత ఏపీ, కర్ణాటక ప్రభుత్వాలు సంయుక్తంగా అత్యంత సమన్వయంతో పనిచేసి కేవలం 6 నెలల రికార్డు కాలంలోనే మొత్తం 33 క్రస్ట్ గేట్లను పునరుద్ధరించి,రైతుల ప్రయోజనాలను కాపాడామని హర్షం వ్యక్తం చేశారు.విజయనగర సామ్రాజ్యానికి, హంపీకి సహజ రక్షణ కవచంగా నిలిచిన ఈ నదీతీరానే జోగులాంబ,హంపీ విరూపాక్ష ఆలయం, మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం వంటి పుణ్యక్షేత్రాలు వెలిశాయని పేర్కొన్నారు.

### ఒకే వేదికపై ముగ్గురు సీఎంలు.. ఇదొక చరిత్ర

గత చరిత్రను గుర్తుచేస్తూ 1983లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీతో పాటు నలుగురు దక్షిణాది ముఖ్యమంత్రులు కలిసి తమిళనాడుకు (చెన్నై తాగునీటి కోసం) 15 టీఎంసీల నీళ్లు ఇవ్వాలని చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని, మళ్లీ ఇన్నాళ్లకు కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ముగ్గురు ముఖ్యమంత్రులం ఒకే వేదికపైకి రావడం ఒక అద్భుతమైన మైలురాయి అని చంద్రబాబు అభివర్ణించారు.

### నదుల అనుసంధానమే దేశానికి శ్రీరామరక్ష..

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ ‘వన్ నేషన్ – వన్ గ్రిడ్’, టెలికాం, రహదారి నెట్‌వర్క్‌లతో అగ్రగామిగా దూసుకుపోతోందని, ఇప్పుడు జలవనరుల రంగంలోనూ విప్లవాత్మక మార్పులు రావాలని చంద్రబాబు ఆకాంక్షించారు. దేశంలో గంగా–కావేరి నదులను అనుసంధానిస్తే భారతదేశాన్ని ఆపడం ఎవరితరం కాదన్నారు. ఇప్పటికే ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో ‘కెన్–బెత్వా’ ప్రాజెక్టు ద్వారా నదుల అనుసంధానం విజయవంతమైందని.. అదే తరహాలో ‘గోదావరి–కావేరి’ నదులను అనుసంధానించడం ద్వారా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నీటి అవసరాలు శాశ్వతంగా తీరుతాయని రోడ్ మ్యాప్ వివరించారు. ప్రస్తుతం ‘ఎల్ నినో’ ప్రభావం కారణంగా తుంగభద్రకు,ఆల్మట్టికి ఎగువ నుంచి ఆశించిన స్థాయిలో నీటి ప్రవాహాలు రావడం లేదని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది నీటిని అత్యంత పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందని రైతులకు పిలుపునిచ్చారు.ఇలాంటి సంక్షోభాలను అధిగమించడానికే ముందుగా రాష్ట్రాల అంతర్గత నదులను, ఆ తర్వాత అంతర్రాష్ట్ర నదులను అనుసంధానం చేసుకోవాలనే ప్రతిపాదనను ముందుకు తెచ్చారు.అందరం కలిసికట్టుగా ఉమ్మడి వ్యూహంతో ముందుకు సాగి, రైతాంగ ప్రయోజనాలను కాపాడుకుందామని సభాముఖంగా పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కర్నూలు, నంద్యాల జిల్లా ఎస్పీలు

**- భద్రతా చర్యలపై కర్నూలు ఎస్పీకి వివరించిన నంద్యాల జిల్లా ఎస్పీ**

**- సీఎం పర్యటన భద్రతా ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన**



**మంత్రాలయం:జూన్ 25 డి కాసిం (వన్ నేషన్ ప్రతినిధి):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం మంత్రాలయం మండలం,మాధవరం గ్రామంలో పర్యటించనున్న నేపథ్యంలో చేపట్టిన భద్రతా ఇతర ఏర్పాట్లను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్,నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాణ్ ఐపీఎస్ లు కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన హెలిప్యాడ్,సభా ప్రాంగణం,పార్కింగ్ ప్రాంతాలు,రూట్ బందోబస్తు,సెక్టార్ల వారీగా నియమించిన ఇన్‌ఛార్జ్ అధికారుల విధులు, భద్రతా చర్యలపై నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాణ్ ఐపీఎస్ కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ కి సమగ్రంగా వివరించారు.బందోబస్తు విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని, సమన్వయంతో విధులు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పోలీసు అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా,నంద్యాల స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి,కర్నూలు డీఎస్పీ రాఘవేంద్ర,సీఐలు,ఎస్ఐలు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి



**శ్రీ ప్రయాగ నాగేశ్వరరావు గారు**
**ప్రథమ వర్ధంతి -- 26-06-2026**

కాలం ఒక సంవత్సరం గడిచిందని చెబుతోంది...
కానీ మీ జ్ఞాపకాలు మాత్రం ప్రతి రోజూ మాతోనే ఉన్నాయి.
మీ ప్రేమ, మీ చిరునవ్వు,
మీ ఆశీస్సులు మరియు మీ సాన్నిధ్యం
ఎప్పటికీ మా హృదయాల్లో చెరగని ముద్రగా నిలిచిపోతాయి.
మీరు భౌతికంగా మాతో లేకపోయినా,
మీరు చూపిన మార్గం, నేర్పిన విలువలు,
అందించిన ప్రేమాభిమానాలు
ఎల్లప్పుడూ మా జీవితాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి.
మీ పవిత్ర స్మృతికి మా వినమ్ర నివాళులు.
ఓం శాంతిః శాంతిః శాంతిః
వినయపూర్వకంగా

**ధర్మపత్ని:**
**శ్రీమతి ప్రయాగ పురుషోత్త లక్ష్మి**
**కుమారుడు, కోడలు:**
**ప్రయాగ దివాకర శాస్త్రి**
**ప్రయాగ దివ్య**
**కుమార్తె:**
**ప్రయాగ సంతోషి, భ్రమరాంబిక**
**మనుమలు:**
**ఆనంద శాస్త్రి, లక్ష్మీ భరణి, దిషా**

# బోడుప్పల్‌లో నీటి కష్టాలు.. జలమండలి ఆఫీస్ ముట్టడి!

**తాగునీటి సమస్యపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహి ళలు జలమండలి ఆఫీసును ముట్టడి - ఖాళీ బిందెలతో భారీ ధర్నా...**



**మేడిపల్లి /జూన్ 25/వన్ నేషన్ : బోడుప్పల్:** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని బోడుప్పల్, చెంగిచెర్ల డివిజన్లలో నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యకు నిరసన గా బీఆర్ఎస్ నాయకులు కొత్త రవి గౌడ్, సిగురు రేణుక రవికుమార్ ముదిరాజ్ ఆధ్వ ర్యంలో కాలనీ వాసులు, మహిళలతో కలిసి గురు వారం భారీ ర్యాలీ నిర్వహించి చెంగిచెర్లలోని జలమండలి (HMWSSB) కార్యాలయా న్ని ముట్టడించి, మహా ధర్నా నిర్వహించారు. పెద్ద సంఖ్య లో మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్న ఈ ఆందోళనలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ర్యాలీగా జలమండలి కార్యా లయానికి వెళ్తూ మధ్యలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేయడంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అనంతరం జలమండలి కార్యాలయాన్ని ముట్టడించి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మహిళలు బిందెలతో పాల్గొని నిరసన వ్యక్తం చేశా రు. ఈ సందర్భంగా నాయకు లు, కాలనీ వాసులు, మహిళ లు మాట్లాడుతూ బోడుప్ప ల్–చెంగిచెర్ల ప్రాంతాల్లో వారానికి ఒకసారి మాత్రమే తాగునీరు సరఫరా అవుతోందని, అది కూడా తక్కువ ప్రెషర్‌తో రావడం వల్ల అనేక కాలనీలకు నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి కొరత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్ప టికీ అధికారులు పట్టించు కోవడం లేదని ఆరోపించారు. నీటి సమస్యలపై అనేకసార్లు జలమండలి అధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేద ని విమర్శించారు. “ఇది ప్రభు త్వ వైఫల్యమా.. అధికారుల నిర్లక్ష్యమా?” అని ప్రశ్నించా రు.ఇంటి పన్ను, నీటి పన్ను క్రమం తప్పకుండా వసూలు చేస్తున్న అధికారులు ప్రజలకు కనీస అవసరమైన తాగునీటి ని అందించడంలో మాత్రం విఫలమవుతున్నారని మండి పడ్డారు. నీటి సమస్య తీవ్రం గా ఉండటంతో రెండు డివిజ న్ల ప్రజలు జలమండలి వాటర్ ట్యాంకర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అయితే ట్యాంకర్ల కోసం బుకింగ్‌లు అధికంగా ఉండ టంతో ఒకసారి బుక్ చేస్తే పది రోజుల తర్వాత మాత్రమే నీరు అందుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ట్యాంకర్ నిర్వాహకులు అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.



# గాయత్రీ మంత్రాన్ని ఉపాసిస్తే సృష్టికి ప్రతి సృష్టి చేసే శక్తి వస్తుంది'

**- శ్రీ త్రిదండ అహోబీల రామానుజ జీయర్ స్వామి - ఘనంగా సామూహిక ఉపనాయనాలు**



**ఎల్బీనగర్, జూన్ 26/ వన్ నేషన్ :** ఎస్వీఎస్ ట్రస్ట్,శ్రీ వైష్ణవ సేవా రాష్ట్ర సంఘం సంయుక్త సంతుక ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలకు చెందిన శ్రీవైష్ణవ వటువులు 50 మందికి సామూహిక ఉచిత ఉప నయన సంస్కారం” కార్యక్రమంను ఎల్బీనగర్ లోని ట్రస్ట్ భవనంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి పాల్గొని వారు వటువులందరికి బ్రహ్మప దేశాన్ని' చేశారు. ఈ సందర్భంగా వారు అనుగ్రహ బాషణం చేస్తూ గాయత్రీ మంత్ర వైశిష్ట్యాన్ని వివరించారు. విశ్వామిత్ర మహర్షి ‘గాయత్రీ మంత్రాన్ని ఉపాసించి సృష్టికి ప్రతిసృష్టి చేశారని అంతటి శక్తిని పొందారని తెలిపారు. వటువులు నిత్యం గాయత్రిని ఉపాసిస్తే అమితమైన శక్తిని పోందుతారన్నారు .ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిధిగా శ్రీ త్రిదండి దేవనాద జీయర్ స్వామి పాల్గొన్నారు.వారు వటువుల వుద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ ట్రస్ట్ చైర్మన్ మాడగిరాచార్యులు,ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ చార్యులు, శ్రీ వైష్ణవ సేవా రాష్ట్ర సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తిరువరంగం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పీచర కృష్ణమాచార్యులు, కన్వీనర్ పొడి చేటి రామకృష్ణ , ట్రస్టు సభ్యులు శ్రీ శఠగోపచార్య మాధవచార్య సంఘ నాయకులు వరదాచార్యులు, నరేంద్రాచార్యులు, యాదగిరి చార్యులు, శశీ కిరణ్, జగన్నాథాచార్య, లక్ష్మనాచార్య వాద్యాలు, మహిళా విభాగం అధ్యక్షురాలు ప్యారక అరణ,గీత, హైదరాబాద్ మహనగర కార్యవర్గసభ్యులు, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.



# ఎల్.బి.నగర్ నియోజకవర్గం భారస పార్టీ సీనియర్ నాయకురాలు

## శ్రీమతి శైలజ గారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు



**ఎల్బీనగర్, జూన్ 25 (వన్‌నేషన్):** ఎల్బీనగర్ నియోజకవర్గ సీనియర్ బీఆర్ఎస్ మహిళా నాయకురాలు శ్రీమతి శైలజ గారిపై మైనంపల్లి హనుమంతరావు అనుచరులు చేసిన తీవ్ర, అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఈరోజు ఎల్బీనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు నాగోల్ పోలీస్ స్టేషన్ నందు సర్కిల్ ఇన్స్పెక్టర్ మక్బూల్ జానీ గారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా నాయకుల పట్ల అవమానకరంగా, అసభ్యకరంగా వ్యవహరించడం తీవ్రంగా ఖండించదగిన విషయమని పేర్కొన్నారు.మహిళల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,బాధ్యులైన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని కోరారు.ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని,మహిళల పట్ల గౌరవం మరియు భద్రతను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి నాయుడు,సూరజ్ యస్దాని, రమాదేవి,విజయగౌడ్,దేవి గౌడ్, పార్వతి, కల్పన, మమత, నిర్మల, పద్మ, విజయలక్ష్మి, సరళ, వరలక్ష్మి, నాగమణి, అనురాధ, వీణ, సురేఖ మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనది

**- పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి... - ప్రత్యేక సంక్షిప్త సవ రణ (SIR) కార్యక్రమాలలో పాల్గొన్న తుంగతుర్తి రవి...**



**మేడిపల్లి /జూన్ 25 / వన్ నేషన్ :** డివిజన్లలో ప్రత్యేక సంక్షిప్త సవ రణ (SIR) కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పీర్జాదిగూడ మున్సి పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పాల్గొని ఓటర్లకు పలు సూచ నలు చేశారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనద ని, ప్రతి అర్హత కలిగిన పౌరు డు తప్పనిసరిగా ఓటరు జాబితాలో తన పేరు నమో దు చేసుకోవాలని సూచించా రు. ఓటరు జాబితాలో పేరు, చిరునామా లేదా ఇతర వివ రాల్లో ఏవైనా మార్పులు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి సవరణలు చేయించుకోవాలని కోరారు.అలాగే 18 సంవ త్సరాలు పూర్తి చేసుకున్న యువత వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియో గించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో మాత్ర మే కాకుండా ఎప్పటికప్పుడు ఓటరు జాబితాలో తమ వివ రాలను పరిశీలించుకోవడం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు, బీఎల్ఓ తన్వి, స్థానిక నాయ కులు, ఎన్నికల సిబ్బంది, అలాగే పలువురు ఓటర్లు పాల్గొన్నారు.ద

# నిమ్స్ ల్యాబ్ టెక్నీషియన్ నోటిఫికేషన్‌లో ఎంఎల్‌టీ, డీఎంఎల్‌టీ విద్యార్థులకు అవకాశం కల్పించాలి



**హైదరాబాద్ /జూన్ 25 /వన్ నేషన్ :** నిమ్స్ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్‌లో ఎంఎల్‌టీ, డీఎంఎల్‌టీ అర్హత లు కలిగిన అభ్యర్థులకు కూడా అవకాశం కల్పించాలని కోరుతూ పారామెడికల్ ల్యా బ్ టెక్నీషియన్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిమ్స్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎన్. సత్య నారాయణకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ, ఇటీవల విడుదలైన నోటిఫికేషన్‌లో కేవలం బీఎస్సీ ఎంఎల్‌టీ అభ్యర్థులకు మాత్రమే అవకాశం కల్పించారని, దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎంఎల్‌టీ, డీఎంఎల్‌టీ పూర్తి చేసిన వేలాది మంది విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరిలో అధిక శాతం మంది పేద, మధ్యతరగతి కుటుంబా లకు చెందిన వారేనని తెలిపా రు.అలాగే అనేక మంది అభ్య ర్థులు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాల్లో పలు సంవత్సరా లుగా వైద్య సేవలు అందిస్తు న్నప్పటికీ, తాజా నోటిఫికే షన్‌లో వారికి అవకాశం లేకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. అందువల్ల ఎంఎల్‌టీ, డీఎంఎల్‌టీ అర్హతలు కలిగిన అభ్యర్థుల ను కూడా నియామక ప్రక్రియ లో పరిగణనలోకి తీసుకోవా లని సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ విషయంపై స్పందించిన సూపరింటెండెంట్ ఎన్. సత్యనారాయణ, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే లా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియే షన్ రాష్ట్ర అధ్యక్షుడు వీరయ్య, ప్రధాన కార్యదర్శి అజయ్, రాష్ట్ర సమన్వయ కర్త తలారి ప్రవీణ్, నాయకు లు రామ్మూర్తి, రాజు, రామకృ ష్ణ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**